క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సాయం

రామకుప్పం: మండలంలోని గోవిందపల్లెకు చెందిన కుప్పమ్మ, ఉన్సిగానిపల్లెకు చెందిన నరసింహులు మృతి చెందారు. సోమవారం మృతుల కుటుంబాలను చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పరామర్శించారు. కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, రెస్కో డైరెక్టర్ నాగిరెడ్డి, స్థానిక నేతలు మురుగేష్, గుర్రప్ప, రాకేష్, ప్రసాద్, హరి పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న వాసుదేవయ్య

సోమల: స్థానిక శ్రీ స్వయంభేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణానికి సోమవారం ఎస్.నడింపల్లెకు చెందిన మొగిలప్పగారి వాసుదేవయ్య రూ.50 వేల విరాళాన్ని ఆలయ ధర్మకర్త సోమశేఖర్‌కు అందజేశారు. జగన్మోహన్, సోమశేఖర్, శంకర పాల్గొన్నారు.

సరైన రికార్డులు ఇస్తే వాహనాల అప్పగింత

సోమల: సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలకు సంబంధించి సరైన రికార్డులు అందజేస్తే వాటిని యజమానులకు అప్పగిస్తామని ఎస్ఐ వెంకట నరసింహులు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు..2020లో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఏపీ 39 సీటీ 3294 నంబర్‌గల టీవీఎస్ ఎక్సెల్, సుజికి మాక్స్100 బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఆ తరువాత సంబంధిత ద్విచక్ర వాహన యాజమానుల చిరునామా కోసం ప్రయత్నించినా తెలియరాలేదని, ఇప్పటికైనా సరైన రికార్డులతో స్టేషన్‌లో సంప్రదించాలని లేని పక్షంలో వాటిని వేలం వేస్తామన్నారు.

అభివృద్ధి పనులపై గ్రామసభలు



తిమ్మానాయనపల్లెలో నిర్వహించిన గ్రామసభ

సదుం: గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని పలు పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పలు నిర్ణయాలను ఆమోదించారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడలకు ఎంపిక



సంధ్య

గుడుపల్లె: జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీలకు కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.సంధ్య ఎంపికైందని ప్రిన్సిపల్ మాధవి, పీఈటీ స్వాతి తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఈ నెల 3,4,5వ తేదీలలో నిర్వహించనున్న 42వ జూనియర్ నేషనల్ షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు సంధ్య ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు చెప్పారు.

రోడ్డు పనుల పరిశీలన

వి.కోట: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని జవునపల్లె పంచాయతీలో రూ.77లక్షల జెడ్పీ నిధులతో వేస్తున్న రోడ్డు పనులను జెడ్పీ చైర్మన్ పరిశీలించి మాట్లాడారు. నక్కనపల్లె నుంచి కొత్తపల్లె, బైరిసంద్ర కర్ణాటక సరిహద్దు వరకు ఈ రోడ్డును వేస్తున్నట్టు తెలిపారు.

కల్వర్టులోకి దూసుకెళ్లిన కారు

రామకుప్పం: కర్ణాటక రాష్ట్రం రామాపురానికి చెందిన భక్తులు అదృష్టవశాత్తు ప్రమాదం నుంచి సురక్షితంగా బైటపడ్డారు. వివరాలు. సుబ్రమణ్యస్వామి ఉత్సవాలకు కర్ణాటక భక్తులు కారులో వచ్చారు. స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. కల్కి ఆశ్రమం సమీపంలో అదుపు తప్పిన కారు కల్వర్టులోకి దూసుకెళ్లింది.

రిజర్వేషన్లు కల్పించాలి

పలమనేరు: జనాభాలో 55శాతానికి కంటే ఎక్కువగా ఉండే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని పలు బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో నియోజకవర్గ బీసీ సంఘాల నేతలు సమావేశమయ్యారు. రాష్ట్ర సంచార కులాల నాయకులు రవి పూసల మాట్లాడుతూ, దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు బీసీలను ఓట్ల కోసం కరివేపాకులా వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లు లాగే బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పించేలా చట్టాన్ని తేవాలన్నారు.

కేంద్రమే బాధ్యత వహించాలి

పలమనేరు: దేశంలో మహిళలు, దళితులపై జరుగుతున్న దాడులకు కేంద్రమే బాధ్యత వహించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు డి. సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.







పుంగనూరు: మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాగభూషణం, చైర్మన్ అలీమ్‌బాషా, నరసింహప్రసాద్, కుప్పం : గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, పలమనేరు : మున్సిపల్ కార్యాలయం వద్ద..

గాంధీజీ కన్న కలలు జగనన్నతో సాకారం

- ఘనంగా గాంధీ జయంతి
- పలుచోట్ల ఘన నివాళి

పుంగనూరు నియోజకవర్గం

పుంగనూరు: జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య పాలనను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం పేర్కొన్నారు. ఆదివారం పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషాతో కలసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిట పాలన అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చెంగారెడ్డి , భరత్‌భూషణ్ ఆధ్వర్యంలో, రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, జ్ఞానాంబిక పాఠశాలలో డైరెక్టర్లు వాసు, యల్లమ్మ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మాజీ ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పాపిరెడ్డి, వెంకటరెడ్డి , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయ కేంద్రాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ వీధిలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నేతలు, వాసవీ వనిత క్లబ్ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు.

సోమల: మండలంలోని 15 పంచాయతీలలో సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించారు. కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య, నెల్లిమందలో జెడ్పీటీసీ కుసుమ, పెద్ద ఉప్పరపల్లెలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం, పొదలగుంటపల్లెలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సోమల బస్టాండులో వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ సర్పంచ్ శ్రీరాములు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మంజునాథ, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్, దివ్యభారతి పాల్గొన్నారు.

సదుం: స్థానిక సీహెచ్‌సీ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి మెడికలాఫీసర్ డాక్టర్ పుష్పకుమారి, ఉద్యోగులు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ మాట్లాడుతూ, గాంధీజీ చూపిన అహింసా మార్గం అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాజారెడ్డి, జయకుమార్‌రెడ్డి, సహదేవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మండల కేంద్రంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాదమునిరెడ్డి, స్థానిక సర్పంచ్ రాణెమ్మ, ప్రభాకర్, గోవింద రెడ్డి,అమరనాథరెడ్డి, మునస్వామి, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి నాగరాజ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ఇబ్రహీంఖాన్, చిచ్చిలి అరుణమ్మ, హేమలత, జీవలత, సుధారాణి , కార్యదర్శులు హరిబాబు, శివకుమార్, శివగణేష్, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండలవ్యాప్తంగా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పవిత్ర, కమిషనర్ కిరణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, సిబ్బంది, స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద పలమనేరు పట్టణ పరిరక్షణ సమితి, ఏపీ ఎన్జీవోలు గాంధీ జయంతి నిర్వహించారు. అలాగే ఏపీ పెన్షనర్ల కార్యాలయం, స్థానిక శాఖా గ్రంథాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లోనూ గాంధీ జయంతిని జరుపుకున్నారు. మరోవైపు సచివాలయ వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని సైతం సచివాలయాల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ చాన్నా కమాల్, పట్టణ కన్వీనర్ జాఫర్, కౌన్సిలర్లు రహీంఖాన్, కోదండరామయ్య, హైదర్, షబీర్, నయాజ్, రమేష్‌రెడ్డి, మున్నా, రవి, శ్యామ్, కుమార్ పీపీఎస్ నేతలు సుబ్రమణ్యంపిళ్లై, నరసింహులు, ఏపీ ఎన్జీఓల నేత ఆనందబాబు, పెన్షనర్ల సంఘ నేతలు గురురాజారావు, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, గుండుగల్లు సచివాలయంలో ఎంపీపీ వెంకటరమణ, కల్లుపల్లె సచివాలయంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, కొత్తపల్లెలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించారు.

పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. గాంధీ జీవితం ఆదర్శనీయమని, ఆయన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏట భాస్కర్, పీఎస్ సుబ్రమణ్యం, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్ర బాలాజి తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వి.కోట: మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీ జయంతి నిర్వహించారు. స్థానిక బాలికల పాఠశాలలోని గాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ మంజునాథ్, నాయకులు కృష్ణమూర్తి, పూలనాగ, మురళి, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు మండల పరిషత్ కార్యాలయంలో..



పులిచెర్లలో..



గంగవరం : మండల పరిషత్ కార్యాలయంలో..



పెద్దపంజాణి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప



బైరెడ్డిపల్లె : మండల పరిషత్ కార్యాలయం వద్ద..



పలమనేరు : నెహ్రూ విగ్రహం వద్ద..



పలమనేరు : మార్కెట్ యార్డు వద్ద..



వి.కోటలో..



పలమనేరు : గాంధీ,లాల్ బహుదూర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల సంఘాలు



పలమనేరు : పాతపేటలో సచివాలయ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న ఉద్యోగులు

గాంధీజీ ఆశయాల బాటలో యువత ముందుకు..

కుప్పం: అహింసాయుత పోరాటంతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాల బాటలో యువత ముందుకు సాగాలని ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు.మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. అలాగే, దివంగత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి సేవలను కీర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎంఎఫ్‌సీ కళాశాల ప్రాంగణంలో..

ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ జీవిత చరిత్రలో ముఖ్యమైన ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జగదీష్ బాబు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

శాంతిపురం: స్థానిక సచివాలయం వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, ఎంపీడీఓ హేమమాలిని మాట్లాడారు.అన్ని గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది ఇవే వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



చౌడేపల్లెలో..



సోమలలో..



సదుం: సీహెచ్‌సీలో..



శాంతిపురం : సచివాలయంలో..



రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో..

మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

గుడుపల్లె: మండలంలోని పాగురుపల్లెలో సోమవారం ఐదుగురు వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లను జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ మీనాక్షి, ఎంపీటీసీ రాజేశ్వరి, రెస్కో మాజీ చైర్మన్ సోమశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మూడు చక్రాల సైకిళ్ల లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్సీ భరత్

● జగనన్నకు వందనం



కల్లుపల్లె సచివాలయంలో జగనన్నకు వందనం పోస్టర్లు చూపుతున్న ఉద్యోగులు, వలంటీర్లు

గంగవరం : సచివాలయ, వలంటరీ వ్యవస్థ తీసుకొచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు అన్ని సచివాలయాల్లో 'జగనన్నకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు చంద్రప్ప, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు సమస్యల్ని పరిష్కరించండి

బైరెడ్డిపల్లె: అధికారులు సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి తమ దృష్టికి ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నివేదించిన సమస్యలను పరిష్కరించినట్లు అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో మంజూరు చేసిన 1,976 జగనన్న గృహాల్లో 1,230 గృహాల నిర్మాణం పూర్తికావచ్చాయని హౌసింగ్ ఏఈ స్వామిదాస్ తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి వాటర్ ట్యాంకులతో తాగునీటి సరఫరాకు సంబంధించిన బిల్లులు త్వరలోనే మంజూరు చేస్తారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లోకనాథం చెప్పారు. జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్ పరికరాలను అందజేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హేమచంద్రుడు తెలిపారు. బైరెడ్డిపల్లెలో అన్ని వసతులతో నిర్మించిన నూతన పీహెచ్‌సీలో గర్భవతులకు కాన్పులు చేస్తూ మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యాధికారి విజయ్‌చంద్ర పేర్కొన్నారు. తీర్థం పీహెచ్‌సీలో గతంతో 8 గంటల సేపు మాత్రమే వైద్య సేవలను అందించేవారమని, ప్రస్తుతం 24 గంటలు ఆస్పత్రి సేవలు అందిస్తున్నట్టు వైద్యాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. మండలంలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా 26 పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్ల కంటే మిన్నగా తీర్చిద్దామని, టీచర్ల కొరత ఉన్నా విద్యాబోధన పరంగా ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు ఎంఈఓ సాయిలీల చెప్పారు. అర్హత ఉన్నప్పటికీ జగనన్న గృహాలు మంజూరు కాని లబ్ధిదారులు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో మార్పులు–చేర్పుల కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ కుమారస్వామి అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారిణి గీతాకుమారి అన్నా రు. పశువులకు కావాల్సిన మందులు ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉన్నాయని పశువైద్యాధికారి వెంకటసాయి తెలిపారు. జగనన్న గృహాల్లో కొంత మంది అవినీతికి పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తప్పవని ఎంపీపీ హెచ్చరించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

చౌడేపల్లె: గ్రామస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ జెఎస్ రాజు అన్నారు. సోమవారం మండలంలోని కొండామర్రి సర్పంచ్ జయసుధమ్మ అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. అలాగే ఆమినిగుంట, పందిళ్లపల్లె, గడ్డంవారిపల్లె, కాటిపేరి, చింతమాకులపల్లె, శెట్టిపేట పంచాయతీల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. రాజు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా దాదాపు రూ.7కోట్లతో 1,750 పనులను చేశారని, 11 మంది డీఆర్పీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించినట్టు చెప్పారు. నీటికుంటల పనులతో వరి సాగు, మామిడి తోటలపెంపకం పనులు బాగా చేశారని రాజు అభినందించారు. కార్యక్రమంలో డీఆర్పీ నరేంద్ర బాబు, పంచాయతీ కార్యదర్శి సుకుమార్, వీఆర్వో అశోక్‌రెడ్డి, గ్రామస్తులు నాగభూషణరెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎస్ఆర్పీ రాజు

'క్లాత్ బ్యాంక్' ఏర్పాటు అభినందనీయం



ఉచిత క్లాత్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో సీఐ రాఘవరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

పుంగనూరు: పేద ప్రజలకు ఉచితంగా దుస్తులు ఇవ్వాలనే సామాజిక సేవా దృక్పథంతో క్లాత్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ రాఘవరెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద లయన్స్ క్లబ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ పి.శివ, క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లాత్ బ్యాంక్‌ను సీఐ రాఘవరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ ప్రతినిధులు ముత్యాలు, శ్రీరాములు, మహేంద్రరావు, రజిఅహమ్మద్, సురేష్, వరదారెడ్డి పాల్గొన్నారు.

● 'స్వచ్ఛతా హి సేవ'

పలమనేరు: గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని జేసీజే కోర్టు ఆవరణలో జడ్జి రవి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ కార్మికులతో కలసి ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. తొలుత ఈ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాలు, కార్యాలయాల వద్ద ఈ నెలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఓ బాధ్యతగా నిర్వహించాలని కోరారు.



పలమనేరు కోర్టు వద్ద నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ